

ఓదెల : ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎలిగేడు : ధూళికట్టలో ర్యాలీ తీస్తున్న గ్రామస్తులు



సుల్తానాబాద్ రూరల్ : భూపతిపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ సర్పంచ్‌లు

# 'దాసరి'ని గెలిపించుకుందాం



జూలపల్లి : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

- బీఆర్ఎస్ నాయకుల ప్రచారం
- చివరి రోజు ప్రచార జోరు



పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి టౌన్, నవంబర్ 28: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. కారు గర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని కోరారు. పట్టణంలోని మూడో వార్డులో కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కర పత్రాలు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు ఇమామ్, వెంకటేశ్వర్‌రావు, ప్రకాశ్, శ్రీనివాస్, అనిత, రమ్య, రజిత పాల్గొన్నారు.

**గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం**

సుల్తానాబాద్ రూరల్,నవంబర్ 28: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. భూపతిపూర్‌లో మాజీ సర్పంచులు కల్వల లావణ్య, పోచంపల్లి మున్వేశ్వరి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

**ధూళికట్టలో ర్యాలీ**

ఎలిగేడు, నవంబర్ 28: ధూళికట్టలో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ తీశారు. ముప్పిరితోట, నారాయణపల్లి, లోకపేట, సుల్తాన్‌పూర్, లాలపల్లి, ఎలిగేడు, నర్సాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

**జూలపల్లిలో..**

జూలపల్లి, నవంబర్ 28 : మండలంలోని తేలుకుంటలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ గీత కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ రూ. 5 లక్షల ప్రమాద బీమా, చెట్టు పన్ను మాఫీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొల్లు శ్యామ్, చొప్పరి శేఖర్, చిగురు రవీందర్‌రెడ్డి, నేవూరి మల్లేశం, బత్తిని శ్రీనివాస్, అడ్డగుంట ధర్మరాజు, మడ్డి శ్రీనివాస్, కోటగిరి శంకరయ్య పాల్గొన్నారు. జూలపల్లిలోని ఎస్సీ, బీసీ కాలనీలో మనోహర్‌రెడ్డికి మద్దతుగా నాయకులు లాల్ మహ్మద్, అంకూస్, షాబొద్దీన్, పొలవేని సతీశ్, బాణాల కొమురయ్య, అర్కిల్ల శంకర్ ఎన్నికల ప్రచారం చేశారు.

**తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

పెద్దపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి నిర్వహించిన రోడ్ షోకు ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమా రాం గోపాల్ రెడ్డి, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు బయలుదేరారు.

**ఊరూరా బీఆర్ఎస్ ర్యాలీలు**

ఓదెల, నవంబర్ 28: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ర్యాలీలు తీశారు. డప్పుచప్పుళ్లతోవీధుల గుండా తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ గంట రాములు, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఆళ్ల రాజరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు కావటి రాజుయాదవ్, ఆకుల మహేందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

కాల్వశ్రీరాంపూర్, నవంబర్28: మండలంలోని మీర్జంపేట, తారుపల్లి, మడిపల్లి కాలనీ, పెగడపల్లి, పందిల్ల, కూనారం, వెన్నంపల్లి, మీర్జంపేట గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అబ్బాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం**

జూలపల్లి, నవంబర్ 28 ః బీఆర్ఎస్ ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ జూలపల్లి మండలం అబ్బాపూర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ మండల ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు దండె వెంకటేశం, మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు నిట్టు కొమురయ్య, నాయకులు పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, జంగం సతీశ్, పప్పు కుమార్, గాండ్ల చంద్రమౌళి, గన్ను మహేందర్ రెడ్డి, గన్ను నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

**భరోసా ఇచ్చిన బీఆర్ఎస్‌కే మా మద్దతు**

పెద్దపల్లి టౌన్, నవంబర్ 28: గొర్రెల పెంపకం, కాపరుల సంక్షేమానికి భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థులకే తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నదని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గొల్ల, కుర్మ, యాదవుల కుటుంబాలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడత గొర్రెల పంపిణి కార్యక్రమం చేపట్టిదని, భవిష్యత్ లో మూడోసారి అధికారం చేపట్టగానే రెండో విడత గొర్రెల పంపిణీ లేదా నగదు బదిలీ చేపడతారని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణలో బీజేపీ, బీఎప్పీ, కాంగ్రెస్‌లు యాదవులకు సముచితస్థానం ఇవ్వలేదని మండిపడ్డారు. వారి మ్యానిఫెస్టోల్లోనూ కనీసం గొర్రెల పంపిణీ ప్రస్తావన తీసుకురాలేదని ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యాదవులకు రాజకీయ భవిష్యత్ ఇవ్వడంతోపాటు గొర్రెల పంపిణి చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పించిందని పేర్కొన్నారు. ఇక్కడ ఆ సంఘం జిల్లా నాయకులు వేల్పుల నాగరాజు, దాడి చంద్రమౌళి, బత్తిని లక్ష్మణ్‌లు ఉన్నారు.



పెద్దపల్లి టౌన్ : మాట్లాడుతున్న మారం తిరుపతి యాదవ్

## బీఆర్ఎస్‌పై నమ్మకంతోనే చేరికలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, నవంబర్28: ప్రజా సంక్షేమం, అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని నమ్మి పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ ఎంఏ సాబీర్ కాంగ్రెస్‌ను వీడారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జూలపల్లి మండలం కాచాపూర్ ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సీ సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, మొబిన్, తబ్రేజ్ ఖాన్, రఫీ ఖాన్, మునీర్, ముజీర్, ముజీబ్, షరీఫ్, అతీక్ పాల్గొన్నారు.



జూలపల్లి : అబ్బాపూర్‌లో ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు